:: "శ్రీమద్రామాయణం – బా ల కా ం డ – సకలసంపత్ప్రదం" ::

:: శ్రీ భద్రాచల రామదాసుల వారి సంకీర్తన – 03.07.2022 ::

:: గానం :- శ్రీ బి. రఘునాథ్ బృందం, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ::

**01.** పల్లవి : ఏ తీరుగ నను దయఁజూచెదవో - ఇనవంశోత్తమ రామా ।
నా తరమా భవ సాగర మీదను - నళిన దళేక్షణ రామా ॥

॥ ఏ తీరుగ ॥

**02.** చరణం : శ్రీరఘు నందన సీతా రమణా - శ్రితజన పోషక రామా ।
కారుణ్యాలయ భక్త వరద నిను - కన్నది కానుపు రామా ॥

॥ ఏ తీరుగ ॥

**03.** చరణం : మురిపెముతో నా స్వామివి నీవని - ముందుగఁ తెల్పితి రామా ।
మరువక ఇక అభిమానముంచు - నీ మరుగుజొచ్చితిని రామా ॥

॥ ఏ తీరుగ ॥

**04.** చరణం : క్రూర కర్మములు నేరక చేసితి - నేరము లెంచకు రామా ।
దారిద్ర్యము పరిహారము సేయవె - దైవ శిఖామణి రామా ॥

॥ ఏ తీరుగ ॥

**05.** చరణం : గురుడవు నామది దైవము నీవను - గురుశాస్త్రంబులు రామా ।
గురువు దైవమని ఎరుగక తిరిగెడు - క్రూరుడ నైతిని రామా ॥

॥ ఏ తీరుగ ॥

**07.** చరణం : వాసవ కమల భవామర వందిత - వారిధి బంధన రామా ।
భాసుర వర సద్గుణములు గల్గిన - భద్రాద్రీశ్వర రామా ॥

॥ ఏ తీరుగ ॥

**08.** చరణం : వాసవనుత రామదాస పోషక - వందన మయోధ్య రామా ।
దాసార్చిత మాకభయ మొసంగవె - దాశరథీ రఘు రామా ॥

॥ ఏ తీరుగ ॥